పెంచలకోన క్షేత్రంలో స్వామి వారి నక్షత్రం.. స్వాతి నక్షత్ర వేడుకలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రంలో పెనుశిల లక్ష్మీనరసిం హస్వామి దేవస్థానంలో శనివారం శ్రీవారి జన్మనక్షత్రం స్వాతి నక్షత్రంసందర్భముగా ఉద యం గం.4 లకు మూలమూర్తికి అభిషేకం, చందనా లంకారం, ప్రత్యేక పుష్పాలంకరణ, విశేష నృసింహ హోమం, కళ్యాణోత్సవం, సా యంత్రం, ఆస్థాన బంగారు గరుడ సేవ ప్రధానఅర్చకులు , వేదపండితుల మంత్రోచ్చారణలతో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలగా కాసా పెంచల వరప్రసాద్ నాయుడుధర్మపత్ని పద్మావతమ్మ గార్లు నిర్వహించ డం జరిగినది.ఉభయకర్తలకు దేవస్థాన వేదపండితులచే ఆశీర్వదించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశామని

ఆలయ అసిస్టేంట్ కమీ షనర్, కార్యనిర్వహణ అధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి తెలియ జేసారు.

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆదివారం 07, జనవరి 2024 4 పేజీలు

టీడీపీ,జనసేన గెలుపే లక్ష్యం- మాజీ మంత్రి నారాయణ పిలుపు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : 2024 ఎన్నికలే మన టార్గెట్ అనిప్రతీ ఒక్కరూ కష్టపడి పని చేయాలని మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ టీడీపీ ముఖ్య నేతలకు సూచించారు. నెల్లూరు నారాయణ మెడికల్ కాలేజిలోని క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి నారాయణతో పాటు టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు 28 డివిజన్లకు సంబంధించి టీడీపీ నాయకులు, ప్రెసిడెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం బాబు ష్యూరిటీ – భవిష్యత్‌కు గ్యారెంటీ, 2024 ఎన్నికల్లో ఎలా పని చేయాలిఇలా పలు కీలక అంశాలతో టీడీపీ శ్రేణులకు నారాయణ దిశానిర్దేశం చేశారు. మన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ల డంతోపాటు వైసీపీ వైఫల్యాలు, అరాచకాలను తెలియజేయాలని సూచించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ 2024 ఎన్నికలకు తక్కువ సమయం ఉందని ఈ రానున్న రోజులు ఎంతో కీలకమన్నారు. ప్రతీ ఒక్క టీడీపీ నాయకుడు, కార్యకర్తలు, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అభిమానులందరూ కలిసి కట్టుగా పని చేసివిజయానికి కృషి చేయాలని కోరారు. ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లి... టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధిని తెలియ జేయాలన్నారు. అదే విధంగా అధికారంలోకి వచ్చిన వైసీపీ నెల్లూరు నగరాభివృద్ధికి పూర్తిగా విస్మరించిందన్న విషయాన్ని వారికి వివరించాలన్నారు. ప్రజల్లో వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చేసిందనిఇదే మనకి మంచి

2

అన్ని వర్గాల సంక్షేమం కోసమే వైసీపీకి మళ్లీ అధికారం

సామాజిక సాధికారిక సభలో నాయకుల పిలుపు

లక్ష ఓట్ల మెజారిటీతో కాకా గెలుపు ఖాయం అన్న వక్తలు

విశాలాంధ్ర- ముత్తుకూరు : రాష్ట్రాన్ని పాలించిన ఏ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమాన్ని సమానంగా చూసిన ప్రభుత్వాలు లేవని అయితే వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల సంక్షేమం కోసం సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టాడని రానున్న ఎన్నికల్లో తిరిగి ముఖ్య మంత్రి కావడం ఖాయమని వేదికపై మాట్లాడిన వక్తలు భరోసా ఇచ్చారు. సర్వేపల్లి నియోజకవర్గం సామాజిక, సాధికారిక యాత్ర కార్యక్రమం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ నందు శనివారం సాయంత్రం జరిగింది. వెంకటాచలం రోడ్డు మీదుగా మండల కేంద్రానికి సాధికారిక యాత్ర వస్తుండగా గ్రామ గ్రామాన బస్సు యాత్రకు జేజేలు పలుకుతూ స్థానికులు కేరింతలు చేశారు. జేజేలు పలికిన వారందరికీ కూడా సాధికారిక బృందం ధన్యవాదాలు తెలుపుతూ తమ బస్సు యాత్ర ముత్తుకూరుకి చేరేవరకు జయ జయ ద్వా నాలు వెన్నంటా యి. సాధికార సభకు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి, సర్వేపల్లి శాసనసభ్యులు కాకాని గోవర్ధన్ రెడ్డి అధ్యక్షత వహించారు. అధ్యక్ష ఉపన్యాసం మంత్రి చేస్తూ సర్వేపల్లి నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలతో సిమెంట్ రోడ్లు, డ్రైన్లు, నాడు నడి కింద పాఠశాలల గదులు, మత్స్య కార్యతర ప్యాకేజీ వంటి అభివృద్ధి సంక్షేమ పథకాలను చేయడం జరిగిందన్నారు. తొలుత రాష్ట్ర వ హ్ బోర్డు చైర్మన్ ఖాదర్ బాషా మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధికి కృషి చేయలేదని, గత ప్రభుత్వం కేవలం 2,300 కోట్ల రూపాయల మాత్రమే మైనారిటీల సంక్షేమానికి ఖర్చు చేస్తే, వైయస్ జగన్మోహన్ రెడ్డి 26 వేల కోట్ల రూపాయలను మైనార్టీ సంక్షేమాన్ని

ఖర్చు చేశారన్నారు. 2014 ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సుమారు 600 హామీలను ఇచ్చారని, అధికారులకు వచ్చాక ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదన్నారు. 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వైయస్ జగన్మోహన్ రెడ్డి కేవలం రెండు పేజీలను మాత్రమే తన మేనిఫెస్టోగా ఎంచుకుని ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని ఆయన గుర్తు చేశారు. అలాగే పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ లపై నిప్పులు చెరిగారు. అనంతరం తిరుపతి పార్లమెంటు సభ్యుడు గురుమూర్తి మాట్లాడుతూ గతంలో పాలకులు ఎస్సీ, ఎస్టీ మైనార్టీలను కేవలం ఓటు బ్యాంకు కోసం మాత్రమే ఉపయోగించుకున్నారని, అయితే పూర్తిస్థాయిలో న్యాయం చేసిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. మన అవసరాలను గుర్తించి సామాజిక న్యాయాన్ని పాటించిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని

2లో

అమ్మను గెంటేసినంత ఈజీ కాదు.. అంగన్వాడీలను గెంటేయడం

జీవో నెంబర్ 2ను తక్షణమే రద్దుచేయాలి.

అంతిమ విజయం అంగన్వాడీలకే దక్కుతుంది.

తెదేపా అధికార ప్రతినిధి గోచిపాతల మోషే

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేత హెూదాలో పాదయాత్ర సందర్భంగా అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్లు రాష్ట్రవ్యాప్తంగా గత 26 రోజులనుండి శాంతియుత మార్గంలో నిరసన తెలియజేస్తుంటే స్పందించని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం జీవో నెంబర్ 2 తీసుకురావడం విడ్డూరంగా ఉందన్నారు. అమ్మను గెంటేసినంత ఈజీగా అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్లను గెంటేయడం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి సాధ్యం కాదనే విషయాన్ని మర్చిపోవద్దన్నారు. అంగన్వాడీలు తలుచుకుంటే జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బంగాళాఖాతంలో కలుపుతారని మోషే ఘాటుగా వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 2014 సంవత్సరంలో ముఖ్యమంత్రి అయ్యే సమయానికి అంగన్వాడి వర్కర్స్ జీతం 4500 ఉండేదని వారికి 6 వేల రూపాయలు పెంచి 10,500 రూపాయలు ఇచ్చేవారని , అంగన్వాడి హెల్పర్స్ కు 3000 రూపాయలు ఉన్న జీతాన్ని 6 వేల రూపాయలు పెంచి అంగన్వాడీలను ఆదుకున్న విషయాన్ని మోషే గుర్తుచేశారు. 2019 ఎన్నికల సమయంలో జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీలను ఆదుకుంటానని , పర్మినెంట్ ఉద్యోగులకు వచ్చే అలవెన్సులు కల్పిస్తామని హామీ ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను విస్మరించి అంగన్వాడీలకు జగన్ మోహన్ రెడ్డి మొండిచెయ్యి చూపించారని మోషే విమర్శించారు. 2024 సంవత్సరంలో తెలుగుదేశం , జనసేన ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అంగన్వాడీలను ఆదుకుంటామని నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చిన విషయాన్ని మోషే మీడియాకు తెలియజేశారు. జగన్ అహంకారానికి అంగన్వాడీల ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న యుద్ధంలో అంతిమంగా అంగన్వాడీలు విజయం సాధిస్తారని మోషే ధీమా వ్యక్తంచేశారు. అంగన్వాడీలు చేస్తున్న ఉద్యమాన్ని అణచివేయడం కోసం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 2ను తక్షణమే వెనక్కితీసుకోవాలని లేని పక్షంలో అంగన్వాడీలు చేస్తున్న ఉద్యమానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని మోషే హెచ్చరించారు.

సంక్షోభంలో సంక్షేమ హాస్టళ్ళు

విద్యార్థులను కాపాడాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లి ఆందోళన

విశాలాంధ్ర - కావలి : దళిత, గిరిజన సంక్షేమ హాస్టళ్లలో చదుకునే పిల్లలు కష్టాల్లో ఉన్నారని వారిని కాపాడాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్. మల్లి పేర్కొన్నారు. శనివారం ఆర్‌డిఓ కార్యాల యం వద్ద ధర్నా నిర్వహించి ఆర్‌డిఓకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్ మల్లి మాట్లాడుతూ ఒక్క కొత్త హాస్టల్ కూడా కట్టించకపోగా 50 హాస్టళ్లను రద్దుపరచినారని, అందులో జగనన్న ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి దళిత, గిరిజన సంక్షేమ హాస్టళ్లు శిధిలావస్థకు చేరుకొని ఉన్నాయని తెలిపారు. వస తులు లేక దోముల తోటి, తలుపులు లేక ఉన్న హాస్టళ్లలో పెచ్చులు ఊడిపోతూ ఉన్నాయని తెలి పారు. ఎక్కువగా బాలికల హాస్టళ్ళ పరిస్థితి దారుణంగా ఉందని తెలిపారు. ప్రతి సంవత్సరం ఇచ్చే నోటు పుస్తకాలు కూడా ఈ సంవత్సరం ఇవ్వకుండా ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూళ్లలో ఇచ్చే నోటు పుస్తకాలతో సరిపెట్టివారని తెలిపారు. ఒక దుప్పటికాని, కింద పడుకునే పట్టగానీ లేక ఫ్లెక్సిలు తెచ్చుకుని కింద పరచుకుంటున్నారని తెలిపారు. అనేక హాస్టళ్లు శిథిలావస్థలో ఉన్నాయని తెలిపారు. ఒకప్పుడు ఆరువేల మంది చదివే పిల్లలు ఇప్పుడు 2వేలు మించి లేరని తెలిపారు. ఒక క్రమపద్ధతిలో సంక్షేమ హాస్టళ్లు ఎత్తివేసి స్థానిక పాఠశాలలోనే చదువుకోవాలని చెపుతున్నారని తెలిపారు. ఇప్పటి వరకు కనీసం సబ్బు, డబ్బులు కూడా ఇవ్వకపోగా తిన్న అన్నానికి 6నెలల నుంచి డైట్ బిల్లులు కూడా

ఇవ్వలేదన్నారు. వార్డున్లు అప్పులు చేసి పెట్టడం వల్ల నాసిరకం వస్తువులు తెచ్చి పెడుతున్నారని తెలిపారు. ఒకప్పుడు ప్రతి ఒక్క కలెక్టర్ సంక్షేమ హాస్టళ్ళను తనిఖీచేసి జిల్లా అధికారులను ప్రోత్సహించి వారికి కావాల్సిన వసతులు కల్పించేవారని తెలిపారు. ఇప్పుడు ఒక్క అధికారి కూడా తొంగి చూడటం లేదన్నారు. కనీసం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ఇలాకాలో కూడా ఒక్క హాస్టలు కూడా మంజూరు చేయించుకోలేకపోయారని తెలిపారు. దళిత గిరిజన బిడ్డలు రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల మంది చదువు మానివేసి ఇండ్లకు పోయారని తెలిపారు. ఈ విధంగా పేద వర్గాలకు వసతి లేకుండా చేసి అన్నం పెట్టే స్థితి లేకుండా చేసి ఘోరాతిఘోరం చేసినారని తెలిపారు. ఇకన్కెనా దళిత సంక్షేమ పథకాలు పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి విజయరత్నం, జి అశోక్, ఎన్ రుషి, కె చందు, సిహెచ్ శశికుమార్, చౌటూరి వెంకటరత్నం, గోళ్ళ తిరుపతి, రాము, రాకేష్ పాల్గొన్నారు.

టీడీపీ,జనసేన గెలుపే లక్ష్యం- మాజీ మంత్రి నారాయణ పిలుపు

(మొదటి పేజీ తరువాయి)
సమయమన్నారు. అనంతరం అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని, ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను గమనించిన వైసిపి ఎమ్మెల్యేలు ఎంపీలు వైసిపికి రాజీనామా చేస్తున్నారని అన్నారు. వైసిపి అధికారం చేపట్టాక ఏపీ అభివృద్ధి పదేళ్ళ వెనక్కి నెట్టబడిందని, వైసిపి ప్రజలకు చెప్పు కునేందుకు కూడా ఒక్క అభివృద్ధి కూడా చేయలేదని, ప్రజా సేవ చేయడంలో వైసిపి పూర్తిగా విఫలం అయిందని విమర్శించారు. ఒక్క ఛాన్స్ పేరుతో గద్దెనెక్కిన జగన్ మోహన్ రెడ్డి ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని, నిర్దాక్షిణ్యంగా యధేచ్ఛగా ప్రజలను దోపిడీ చేయడం వల్లే ఇలాంటి పరిస్థితులు ఏర్పడ్డాయని ఎద్దేవా చేశారుకోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ 2024ల వైసీపీ ఓటమి డిసైడ్ అయిపోయిందని ఎద్దేవా చేశారు. టీడీపీ - జనసేన గెలుపు ఖాయమన్నారు. నెల్లూరులో పొంగూరు నారాయణ భారీ మెజారిటీతో విజయం తధ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

వైసీపీకి మళ్లీ అధికారం

(మొదటి పేజీ తరువాయి)

ఆయన గుర్తు చేశారు. వైయస్సార్ ఆరోగ్యశ్రీని రెండు లక్షల నుండి 25 లక్షల రూపాయల వరకు పెంచింది ముఖ్యమంత్రి అని ఆయన తెలిపారు అలాగే 128 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టింది జగన్మోహన్ రెడ్డి అని ఆయన తెలిపారు. అనంతరం రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు మాట్లాడుతూ బీసీల సంక్షేమానికి పెద్ద పీట వేసింది జగన్మోహన్ రెడ్డి మాత్రమే అని తెలిపారు. గతంలో రాను టిడిపిలో పనిచేశానని అయితే తన ఆస్తులు పోగొట్టుకున్న అనే తప్ప సంపాదించుకున్నది ఏమీ లేదని ఆయన తెలిపారు. ఇప్పటివరకు రాజ్యసభకు ఏ పార్టీ కూడా రాష్ట్రం నుండి బీసీలను కానీ, ఎస్సీలను కానీ పంపిన దాఖలాలు లేవని, అయితే జగన్మోహన్ రెడ్డి రాజ్యసభకు బీసీలను పంపాడన్నారు. తీర ప్రాంత మత్స్యకారుల కొరకు ఇప్పటివరకు ఏ ప్రభుత్వం చేపట్టినటువంటి అభివృద్ధి పథకాలను జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారన్నారు. మసకారులు రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు లేక ఇతర రాష్ట్రాలకు వలస పోతున్నారని దీనిని గుర్తించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలో 10 ఫిషింగ్ హార్బర్లను నిర్మిస్తున్నారని, వాటి నిర్మాణ పనులను కూడా పరిశీలించడం జరిగిందన్నారు. 139 బీసీ కులాలు నెల్లూరులోని టౌన్ హాల్లో సమావేశం నిర్వహించి బీసీలను గౌరవంగా, సంక్షేమ పథకాలను అమలు చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో కూడా పట్టం కట్టాలని తీర్మానం చేశారన్నారు. తాను సామాజిక సాధికారిక సభలకు వెళ్ళినప్పుడు ఇప్పటివరకు జరిగిన సభలలో ఒకరిద్దరు నాయకులు మాట్లాడిన వెంటనే జనం లేచి వెళ్లిపోయే వారిని, అయితే సర్వేపల్లి అభ్యర్థి అయిన కాకాని గోవర్ధన్ రెడ్డి తాను చేసిన అభివృద్ధి సంక్షేమం నియోజకవర్గం అంతటా కనిపిస్తోందని, అది నియోజకవర్గంలోని ప్రతి ఓటర్ లో కూడా ఉందని, తిరిగి ఆయనకే పట్టం కట్టేందుకు కూడా సర్వే ప్రజలు సిద్ధంగా ఉన్నారన్న విషయాన్ని స్పష్టంగా అర్థమవుతుందన్నారు. ఇప్పటివరకు జరిగిన సాధికారిక సభలకు ఇంత భారీగా జనం వచ్చిన దాఖలా లేవని, అలాగే క్రమశిక్షణ కలిగి సభను నిర్వహించిన ఘనత కూడా కాకాని గోవర్ధన్ రెడ్డికే దక్కుతుందని ఆయన తెలిపారు. చంద్రబాబు నాయుడు బీసీలను వాడుకుని వదిలేసేవాడని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం నెల్లూరు మేయర్ స్రవంతి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీలను, మైనారిటీలను గుర్తించి అధిక శాతం పదవులు ఇచ్చిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని ఆమె తెలిపారు. సామాజిక న్యాయం ఒక్క వైసీపీ పార్టీలో మాత్రమే ఉందని ఆమె తెలిపారు. అనంతరం ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ రాజకీయ సమానత్వం వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలన్నారు. 75 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ ని బతికించిన వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని అతనిని చంపేందుకు కాంగ్రెస్, చంద్రబాబు నాయుడు కుట్ర పన్నారు. జగన్మోహన్ రెడ్డి పార్టీ పెట్టకపోతే అధిక సంఖ్యలో ఎస్సీ, ఎస్టి ,మైనారిటీ, బిసిలు ఎమ్మెల్యేలుగా గెలిచేవారు కాదని అలాగే మంత్రివర్గంలో కూడా సామాజిక న్యాయం పాటించి అధిక శాతం మంత్రి పదవులు కూడా ఇవ్వడం జరిగింది అన్నారు. రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ఓడించేందుకై కాంగ్రెస్, టిడిపి, బిజెపి, పవన్ కళ్యాణ్ ఒకటవుతున్నారని దీనిని ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో తిరిగి వైయస్ జగన్మోహన్ రెడ్డికి పట్టం కట్టేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. పేద పిల్లలకు ఇంగ్లీష్ నేర్పించింది జగన్ అని, అభివృద్ధికి కృషి చేసింది జగన్మోహన్ రెడ్డి అని కావున వచ్చే ఎన్నికల్లో తిరిగి రాష్ట్రంలో సామాజిక న్యాయం జరగాలంటే వైయస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. అలాగే తన నియోజకవర్గంలో కూడా జరగని విధంగా సర్వేపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరిగాయని తాను సామాజిక సాధికార యాత్రలు వస్తూ దానిని పరిశీలించడం జరిగిందని వచ్చే ఎన్నికల్లో సర్వేపల్లి అభ్యర్థి కాకాని గోవర్ధన్ రెడ్డిని లక్ష ఓట్ల మెజారిటీతో ప్రజలు గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కోడూరు కలపలత, పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, నియోజకవర్గంలోని అన్ని మండలాల పార్టీ కన్వీనర్లు, నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ విద్యాధరి ముమ్మర పర్యటన

విశాలాంధ్ర- లింగసముద్రం :కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి శనివారం మండలంలో పర్యటించారు ఈ సందర్భంగా తొలుత వెంగళాపురం అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు అనంతరం మాట్లాడుతూ గర్భవతులు చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టాహారం సక్రమంగా పంపిణీ చేస్తున్నారా లేదని ఇన్చార్జిలను ప్రశ్నించి వివరాలు సేకరించారు గర్భవతులు చిన్నారులు బాలింతలకు పౌష్టికాహారం నిరంతరం అందించాలని ఆదేశించారు అనంతరం తాసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. తాసిల్దార్ సమాధానమిస్తూ 6 గ్రామాల్లో రీసర్వే జరుగుతుందని ప్రస్తుతం వీర రాఘవుని కోటలో జరుగుతుందని సబ్ కలెక్టర్ మాట్లాడుతూ మెరుగైన సేవలందించడం మనందరి బాధ్యతని ఆ బాధ్యతను మరువకుండా సేవలందించాలని సూచించారు తదుపరి ఆ ప్రాంతంలోనే జరుగుతున్న డిజిటల్ నిర్మాణ పనులను పరిశీలించిన ఆమెనాణ్యంగా నిర్మాణం జరపాలని ఆదేశించారు.

ఆధునీకరణతో అభివృద్ధి: ఏడీఎఫ్ ద్వారా ఎమ్మెల్యే మేకపాటికృషి

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి నియోజకవర్గంలోని పలు ప్రాంతాలను, పర్యాటక స్థలాలను ఆధునిక సాంకేతికత సహకారంతో అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేసుకోవచ్చుననే పనులకు నడుం బిగించారు. నియోజకవర్గంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన ఏఎస్ పేట దర్గాను, అన్ని హంగులతో నిర్మాణం పూర్తి చేసుకుని ప్రజలకు సేవలు అందిస్తున్న ఎంజీఆర్ మున్సిపల్ బస్టాండ్, సమీప ప్రాంతాలు, పట్టణంలోని పలు ప్రధాన రహదారులు వంటి మౌళిక వసతుల కల్పన ద్వారా ఆధునీకరణ పనులు చేసి భావితరాలకు అభివృద్ధిని అందించాలనే సంకల్పంతో ఏడీఎఫ్ సౌజన్యంతో గత సెప్టెంబర్ లో తిరుపతిలోని ఐఐటీ కళాశాలలో నిపుణుల బృందంతో చర్చించిన విషయం విదితమే. ఉత్తరప్రదేశ్, బెంగళూరు లాంటి ప్రధాన నగరాలలో రోడ్లు సర్కిల్ ప్రాంతాలు అభివృద్ధిలో ఎంతో అనుభవం కలిగిన జనా అర్బన్ స్పేస్ ప్రతినిధుల బృందం ఈ చర్చలో పాల్గొని ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి చేయదలుచుకున్న కార్యాచరణను తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మేకపాటి కార్యాచరణకు మౌళిక సదుపాయాల కల్పన, అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేసేందుకు ఆత్మకూరు, ఏఎస్ పేటలలో జనా అర్బన్ స్పేస్ నుంచి డైరెక్టర్ నిత్య, ఆర్కిటెక్ ప్రవల్లికలు వైఎస్సార్సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పర్యటించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భవిష్యత్తులో నగరాలకు ధీటుగా పట్టణం నిలిచేలా ప్రణాళికలు సిద్ధం చేసేందుకు క్షుణ్ణంగా పరిశీలించారు. రాష్ట్రంలోనే ప్రైవేట్ భాగస్వామ్యంతో నిర్మాణం పూర్తి చేసుకుని ప్రజలకు సేవలందిస్తున్న బస్టాండ్ గా తెలుసుకున్న నిపుణుల బృందం సభ్యులు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నిర్మాణం సాగించిన ఈ బస్టాండ్ పరిసర ప్రాంతాలను కొద్దిపాటి నిధులతో అభివృద్ధి చేసుకుంటే వ్యాపారాభివృద్ధికి, ప్రజలకు మరింత సౌకర్యవంతంగా మారుతుందన్నారు. రోడ్లు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాల ద్వారా అభివృద్ధి చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. పట్టణంలోకి వచ్చే బైపాస్ రోడ్డును హనుమాన్ జంక్షన్ నుండి మెయిన్ బజార్ వరకు రోడ్డును, పట్టణ వ్యాపారుల కేంద్రంగా ఉన్న వైశ్యబజార్ ప్రాంతాలను పరిశీలించి ఇరువైపులా చేపట్టాల్సిన మౌళిక సదుపాయాల గురించి నాయకులతో మాట్లాడారు. అభివృద్ధి పనులు చేపడితే ఈ రోడ్డు ద్వారా పట్టణంలోకి వచ్చే మారో మార్గం ఏర్పడి సౌకర్యాలు మరింత మెరుగవుతాయని, అంతేకాక సమీప పెద్ద నగరాల నుండి రవాణా సౌకర్యాలు బైపాస్ రోడ్డు మీదుగా పట్టణంలోకి వచ్చే వెళ్లే వీలవుతుందని, దీంతో పట్టణంలో వ్యాపారాభివృద్ధి కూడా జరుగుతుందని వివరించారు. అనంతరం ఆత్మకూరు చెరువును పరిశీలించిన బృందం సభ్యులకు గతంలో ఉన్న ప్రతిపాదనలు పట్టణ నాయకులు వారికి వివరించారు. చెరువును పరిశీలించిన నిపుణుల బృందం సభ్యులు హైదరాబాద్ ట్యాంక్ బండ్ మాదిరిగా బోటింగ్, వాకింగ్ ట్రాక్ తో పాటు పార్కుల నిర్మాణాలు చేపట్టవచ్చునని, చెరువు అభివృద్ధి గురించి ప్రణాళికలు సిద్ధం చేస్తామని, దీని ద్వారా పట్టణ ప్రజలకు ఆనందం, ఆహ్లాదంతో పాటు వ్యాపారాభివృద్ధి కూడా జరుగుతుందన్నారు. అనంతరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏఎస్ పేట దర్గాలోని హజరత్ ఖాజానాయబ్ రసూల్ దర్గాను దర్శించుకున్నారు. దర్గా పరిసర ప్రాంతాలను పరిశీలించి ఇంత తక్కువ విస్తీర్ణంలో చాలా ఎక్కువ మంది భక్తులు ఉండడంతో పర్యాటక అభివృద్ధికి అవసరమైన ఆధునిక హంగులు ఏర్పాటుతో పాటు అభివృద్ధి పనులు చేస్తే భక్తులు సంఖ్య పెరిగినా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చేయవచ్చునని నిపుణుల బృందం సభ్యులు పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఆత్మకూరు మున్సిపాలిటి, ఏఎస్ పేట ప్రాంతాల్లో తాము తెలుసుకున్న విషయాలను నెల్లూరు మేకపాటి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి నిపుణుల బృందం సభ్యులు ప్రెజెంటేషన్ ద్వారా పర్యాటక, వ్యాపారాభివృద్ధి కోసం అవసరమైన మౌళిక సదుపాయాల కల్పనపై ప్రణాళికలను సిద్ధం చేసి అందిస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఏఎస్ పేట దర్గా, ఆత్మకూరు మున్సిపాలిటిలో అభివృద్ధి పనులు, ఆత్మకూరు నియోజకవర్గం మూడు జాతీయ రహదారుల అనుసంధానంగా, భవిష్యత్తులో పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందన్నారు.ప్రణాళికలను నెల రోజుల్లోపు సిద్ధం చేసి అందించాలని బృందం సభ్యులకు సూచించారు. నిపుణుల బృందం సభ్యుల వెంట ఆత్మకూరు మున్సిపల్ వైస్ చైర్మన్లు షేక్ సర్దార్, డాక్టర్ కెవి శ్రావణ్ కుమార్, నోటి వినయ్ కుమార్ రెడ్డి, ఏఎస్ పేట ఎంపీపీ బోయళ్ల పద్మజారెడ్డి, జెసీయస్ కన్వీనర్ పులిమి రమేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల నిరసన

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఎన్నో ఏళ్లుగా ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ప్రజలకు సేవలు అందచేస్తున్నామని, ప్రస్తుతం పెరిగిన ఖర్చులతో తమకు ప్రభుత్వం అందచేస్తున్న వేతనం ఏ మాత్రం సరిపోవడం లేదని, ఈ విషయమై ప్రభుత్వం పునరాలోచించి సమాన పనికి సమాన వేతనం అందచేయాలని మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు పేర్కొన్నారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గత మూడు రోజులుగా మున్సిపల్ కార్యాలయం ఎదుట ఏఐటియుసీ మున్సిపల్ కార్మికుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసనకు టీడీపీ నాయకులు తమ మద్దతు తెలిపారు. మున్సిపల్ కార్మికులకు రూ.26వేలు వేతనం అందచేయాలని, తమకు బకాయి ఉన్న అరియర్లు వెంటనే అందించేలా చర్యలు తీసుకోవాలంటూ నినాదాలు చేశారు. కార్మికులకు తెలుగుదేశం నాయకులు మద్దతు తెలుపుతూ మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. మద్దతు తెలిపిన వారిలో పట్టణ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, మధు, ఏఐటియుసీ నాయకులు నాగరాజు, వాసు, నాగేంద్ర తదితరులు ఉన్నారు.

పోటాపోటీగా బస్సు యాత్ర సభకు బయలుదేరిన వైకాపా నేతలు

విశాలాంధ్ర -మనుబోలు:మనుబోలు మండలం నుండి ముత్తుకూరులో శనివారం సాయంత్రం జరిగే సామాజిక బస్సు యాత్ర సభకు వైకాపా కార్యకర్తలు నాయకులు పోటాపోటీగా బయలుదేరి వెళ్లారు. మనుబోలు మండల కన్వీనర్ ఆధ్వర్యంలో భారీగా జనాలు తరలి వెళ్లారు. అదేవిధంగా కట్టువపల్లి వైకాపా యువ నేత ఆదినారాయణ, ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజలు బయలుదేరి వెళ్లడం జరిగింది. జట్లకొండూరు పంచాయితీ నుండి ఉప సర్పంచ్ ఆవుల తులసిరామ్ ఆధ్వర్యంలో మా గ్రామం నుంచి సామాజిక సాధికార బస్సు యాత్రకు ముత్తుకూరు కు బయలుదేరి కార్యక్రమం ను విజయవంతం చేశారు. అంతేకాకుండా, దువ్వూరు సుధాకర్ రెడ్డి, కోలను కుదురు సర్పంచ్ వెంకటరమణయ్య, కొమ్మల పూడి సర్పంచ్ బండెల వేణుగోపాల్ ,ముద్దుమూడిలో కో ఆప్షన్ సభ్యులు నాగూర్ భాష ,కరిముల్లా, పెంచలయ్య ఎల్లం పురం వెంకటసుబ్బ యాదవ్, కాగితాలపూర్ సర్పంచ్ ఏడుకొండలు ధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజలు బయలుదేరి వెళ్లడం జరిగింది. మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున జనాలు స్వచ్ఛందంగా తరలి వెళ్లడం విశేషం.

విద్యార్థులు చట్టాలపై అవగాహన :సీనియర్ సివిల్ జడ్జి బి రాజేష్

విశాలాంధ్ర-ఆత్మకూరు: విద్యార్థి దశ నుంచే చట్టాల గురించి తెలుసుకొని అవగాహన పెంచుకోవాలని విద్యార్థులు ఆ దిశగా ఆలోచించినప్పుడే వారి వ్యక్తిత్వంతో పాటు భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందని ఆత్మకూరు కోర్టు సీనియర్ సివిల్ జడ్జి బి రాజేష్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం న్యాయవిజ్ఞాన మండలి ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన, సమీక్షా కార్యక్రమం నిర్వహించారు.

సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.40వేలు దాతృత్వం

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో గత విజయదశమి నుండి సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలో మృతి చెందిన పలువురికి అంత్యక్రియల కోసం ఇస్తున్న నగదు దాతృత్వం నిర్విరామంగా కొనసాగుతుంది. గత కొన్ని రోజుల క్రితం 22వ వార్డు జ్యోతి నగర్ లో మృతి చెందిన నల తోటి చిన్న కొండయ్య కుటుంబ సభ్యులను నిత్యాన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డి పరామర్శించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులకు రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఐదో వార్డు పరిధిలోని జెఆర్ పేటలో ఇటీవల మృతి చెందిన షేక్ సత్తార్ సాహెబ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

వైకాపా యువ నేత గుండాల ఆదినారాయణ సారధ్యంలో..

"కట్టువపల్లి" నుంచి ముత్తుకూరు..

విశాలాంధ్ర-మనుబోలు: మండలంలోని కట్టువపల్లి గ్రామ వైకాపా యువ నేత చేగువేరా ఫౌండేషన్ అధ్యక్షులు గుండాల ఆదినారాయణ అలియాస్ సురేష్ సారధ్యంలో శనివారం సాయంత్రం చలో ముత్తుకూరు బస్సు యాత్ర చేపట్టారు. సర్వేపల్లి నియోజకవర్గం ముత్తుకూరులో శనివారం సాయంత్రం సామాజిక సాధికార బస్సుయాత్ర రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ బస్సు యాత్రలో పాల్గొనేందుకు రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రివర్యులు కాకాని గోవర్ధన్ రెడ్డి ఆదేశాలు మేరకు గుండాల ఆదినారాయణ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో వైకాపా నాయకులు, కార్యకర్తలతో బస్సులో బయలుదేరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జిందాబాద్ రాష్ట్ర మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు ఇస్తూ ఈ సామాజిక సాధకార బస్సు యాత్రకు చేరుకున్నారు కట్టువపల్లి గ్రామంలో వైకాపాకు బలమైన వర్గం ఉంది. ఆ గ్రామ వైకాపా సీనియర్ నాయకులు సన్నారెడ్డి జానకరామారెడ్డి పోచారెడ్డి అశోక్ రెడ్డి సన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి పూండ్ల రవి రమణయ్య వినోద్ ఆధ్వర్యంలో ఇంకా చాలా మంది నాయకులు కార్యకర్తలతో కలిసి ఫ్లెక్సీలు చేతబట్టి నినాదాలు ఇస్తూ బస్సులో ముత్తుకూరుకు చేరుకున్నారు.

తల్లిదండ్రులు పిల్లల విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి

విశాలాంధ్ర - కావలి : ప్రభుత్వం మంజూరు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని, తల్లి దండ్రులు తమ బిడ్డలను బాగా చదివించి మంచి ఉన్నత స్థితికి ఎదుగుటకు ప్రయత్నించాలని కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు షేక్ ఖాదర్ బి ఆధ్వర్యంలో విద్య యొక్క ప్రాముఖ్యత, బాల్య వివాహల్లో తల్లిదండ్రుల పాత్ర, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఏఎంవి శేషమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మునిసిపల్ కమీషనర్ శ్రావణ్ కుమార్ విచ్చేశారు. అతిచిన్న వయస్సులోనే ఆడపిల్లలకు బలవంతపు వివాహాలు జరిపించి నందు వలన ఆరోగ్య విషయంలో ఎన్నో సమస్యలకు లోనై శారీరకంగా, మానసికంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, ఆడపిల్లలకు 18 సంవత్సరాల వయస్సు పూర్తి అయినంత వరకు పెళ్లి చేయరాదని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షులు ఖాదర్ బి, స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్ ఖాదర్ బాష, మహమ్మద్ అబ్దుల్ అలీం, ఎం.వి.ప్రసాద రావు, మొఘల్ శిరాజ్ బేగ్, జాగో సంస్థ షేక్ జమీర్, గుడ్ మెన్ బ్రహ్మయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-జలదంకి: జలదంకి మండలంలోని అన్నవరం పంచాయతీ ఎస్సీ, ఎస్టీ కాలనీలలో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి మండల వైసీపీ కన్వీనర్ పాలవల్లి మాల కొండారెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. జమ్మలపాలెం లో నీళ్ల ట్యాంక్ నిర్మాణానికి సర్పంచ్ బుర్రి శ్రీవేణి, సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డిలు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాలలో అన్నవరం సర్పంచ్ గుమ్మడి మార్తమ్మ, రమేష్, పార్టీ జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ దామెర్ల దేవదాసు, ఏఈఈ సతీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

చెప్పాడంటే.. చేస్తాడంతే..

పింఛన్ పంపిణీలో ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి

విశాలాంధ్ర- ఓలేటివారిపాలెం : మాట తప్పను - మడమ తిప్పను. ఇది మహానేత రాజన్న మాట. ఆ మాట నుంచి ఆ ఆలోచనలు నుంచి ఆ నమ్మకం నుంచి ఆ పట్టుదల నుంచి పుట్టినవాడే సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి అన్నారు. వలేటివారిపాలెం మండల ఎంపిడిఓ ఆఫీస్ ఆవరణలో సామాజిక పెన్షన్ 3000 పెంచిన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక్కో అవ్వాతాతకు..మీ జగనన్న నాలుగున్నరేళ్లలోనే..రూ.1.47 లక్షల పింఛన్ చంద్రబాబు పాలనలో.. ఐదేళ్లలో ఇచ్చింది .. రూ.58 వేలే చంద్రబాబు హయాంలో.. కొత్తగా పింఛన్ మంజూరు కావాలంటే నరకమే మన ప్రభుత్వంలో ఇప్పటి వరకూ 28.35 లక్షల కొత్త పింఛన్లు ఇచ్చామన్నారు. కరోనా కష్టకాలంలో కూడా ప్రపంచం మొత్తం అల్లాడిపోయిన మన జగనన్న ప్రభుత్వంలో అందరికీ ఒకటో తారీకు వాళ్ల ఇంటి తలుపు తట్టి మరీ పెన్షన్ అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డి గారికి దక్కుతుంది అన్న మహీధర్ రెడ్డి అంతేకాదు.. దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులకు రూ.10వేల పింఛన్, కిడ్నీ వ్యాధిగ్రస్తులకు రూ.5 వేలు, రూ.10 వేలు పింఛన్ ఇస్తున్నారు. వైఎస్ఆర్ ఆరోగ్య ఆసరా కూడా ఒక రకంగా పింఛన్ లాంటిదే. ఆపరేషన్ జరిగి రెండు నెలలు, మూడు నెలలు విశ్రాంతి తీసుకున్నా .. డాక్టర్ల సూచన మేరకు రోజుకు రూ.250 చొప్పున జగనన్న ప్రభుత్వం అందిస్తుందన్నారు. నవరత్నాలలో భాగంగా సమాజంలోని పేద, బలహీన వర్గాల ప్రత్యేకించి వృద్ధుల, వికలాంగులకు పెన్షన్ పెంపు చేశామన్నారు. జగనన్న ప్రభుత్వం పింఛన్లు సంఖ్య 66.34 లక్షలు జగనన్న ప్రభుత్వం పింఛన్లపై చేస్తున్న ఖర్చు నెలకు రూ.1968 కోట్లు అన్నారు. జనవరి1, 2024 నుంచి 66.34 లక్షల పింఛన్లపై..ఏటా చేయనున్న వ్యయం రూ.23,556 కోట్లు అన్నారు. ఈ కార్యక్రమం పండుగల జరిగింది ఈ కార్యక్రమంలో డి ఎల్ డి ఓ మేడం గారు, వలేటివారిపాలెం మండలం ఎంపీడీవో రఫిక్ అహ్మద్ గారు, మండల ఎంపీపీ పొనుగోటి మౌనిక వ లేటివారిపాలెం మండల జడ్పిటిసి, ఇంటూరి భారతి వలేటివారిపాలెం మండల కన్వీనర్ పరిటాల వీరాస్వామి,సర్పంచ్, వలేటివారిపాలెం మండల జెసిఎస్ కన్వీనర్ అనుమోలు వెంకటేశ్వర్లు, వలేటివారి పాలెం మండల సర్పంచులు, ఎంపీటీసీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పెన్షన్ లబ్ధిదారులు ఇంకా ప్రభుత్వ అధికారులు వైసిపి ముఖ్య నాయకులు ఇంటూరి హరిబాబు చింతలపూడి రవీంద్ర ఎంపీటీసీ ఇరపని సతీష్ సర్పంచి దేగ వెంకటేశ్వర్లు సిహెచ్ యానాది ఎంపీటీసీ యాళ్ల శివకుమార్ రెడ్డి కార్యకర్తలుప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

సభను విజయవంతం చేసిన అందరికీ అభినందనలు :పాపకన్ను

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు వేదికగా శుక్రవారం సామాజిక సాధికార బహిరంగ సభ భారీ గా తరలి వచ్చిన మండల ప్రజ లకు, బహిరంగ సభకు విజయ వంతానికి సహకరించిన మం డల వైఎస్ఆర్ సిపి నాయకుల కు కార్యకర్తలకు వైఎస్సార్ కాం గ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎఎంసి చెర్మన్ పాపకన్ను మధుసూదన్ రెడ్డి అభినందనలు తెలిపారు. శనివారం మద్దెల మడుగు సెంటర్లోని తెలుగు గం గ విశ్రాంతి భవనంలో విలేకరుల సమావేశంలో మధురెడ్డి మా ట్లాడుతూ వైఎస్ జగన్ మోహ న్ రెడ్డి ప్రజలకోసం ఎన్నో పథ కాల ద్వార ఫలాలు అందించి ప్రజలు హృదయాల్లో నిలుం చుండి పోయారన్నారు. అలాగే వెం కటగిరి నియేజక వర్గానికి మనసున్న మంచి మనిషిని, ప్రజల సమస్యలను తన సమస్యగా పరిష్కరించే నేదురుమల్లి రాం కూమర్ రెడ్డిని ఏప్రిల్‌లో జరగ నున్న ఎన్నికలలో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమము లో రాపూరు మండల వైఎస్ఆ ర్సీపిఅధ్యక్షులుపాపకన్నుదయాకర్ రెడ్డి,మండల జెసిఎస్ ఇంచార్జీ లక్ష్మీ నారాయణరెడ్డి, వైస్ ఎంపిపి పోలంరెడ్డి పెంచల రెడ్డి,దుగ్గిరెడ్డి నరసింహరెడ్డి, కొప్పుల లీలా మోహన్ రెడ్డి, బొడ్డు మధు సూధన్ రెడ్డి, ఏ టూరి విజయ శేఖర్ రెడ్డి, బండి వేంకటరమణా రెడ్డి,ఎలుగోను శ్రీధర్ రెడ్డి, అబ్దుల్ గని, నాయకులు, పాల్గొన్నారు.

నూతన పింఛన్లు అందజేత

విశాలాంధ్ర-ఆత్మకూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అర్హత ప్రామాణికంగా అందజేస్తున్న సామాజిక పెన్షన్లను శనివారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని కౌన్సిలర్లు సయ్యద్ నౌషాద్ బేగం తమ వార్డుల పరిధిలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల మత పార్టీలకు అతీతంగా ప్రజాసేవ ధ్యేయంగా జగనన్న సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ప్రతి ఒక్కరు మళ్ళీ ఆయనను ముఖ్యమంత్రి చేసుకుందామని పేర్కొన్నారు. బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ బూత్ మేనేజర్ సయ్యద్ జమీర్ బాష, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు ఉన్నారు.

లారీ ఢీకొని వ్యక్తి దుర్మరణం

లారీ చక్రాల కింద నలిగిన ప్రాణం

మహిళకు గాయాలు..పోర్ట్ రోడ్డు వద్ద ప్రమాదం

విశాలాంధ్ర-మనుబోలు: చెన్నై కలకత్తా 16 నెంబర్ జాతీయ రహదారిపై శనివారం ఉదయం 6 గంటల సమయంలో పోర్ట్ రోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వెంకటాచలం మండలం ఇడిమేపల్లి గ్రామానికి చెందినకురుగొండరామయ్య ట45ఊఅనే వ్యక్తి దుర్మరణం చెందాడు. వెంకటాచలం నుండి టీవీఎస్ ఎక్సెల్ లో సొంత గ్రామమైన ఇడమేపల్లికి వెళుతుండగా పోర్ట్ రోడ్డు వద్ద వెనక నుండి లారీ ఢీకొంది. ఈ తీవ్రతకు ఎక్సెల్ నడుపుతున్న వ్యక్తి లారీ వెనక చక్రాలు కింద పడి క్షణాలలోప్రాణాలు వదిలాడు. టీవీఎస్ ఎక్సెల్ వెనుక కూర్చొని ఉన్న మహిళ శ్యామల కు కూడా గాయాలు తగిలాయి. ఈ ప్రమాదంతో ఇక్కడ కొంతసేపు గందరగోళం నెలకొని ట్రాఫిక్ అంతరాయం కలిగింది. లారీ డ్రైవర్ పోలీసు అదుపులో ఉన్నాడు. ఎస్సై అజయ్ కుమార్ ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం తరలించే ప్రయత్నంలో ఉన్నాడు. గాయపడిన మహిళను నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

సింహపురి స్వర్ణకార సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : సింహపురి స్వర్ణకార కార్మిక పరస్పర సహాయక సహకార సంఘం 2024 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. స్థానిక కొరడావీధిలోని ఆ సంఘం కార్యాలయంలో ఆ సంఘం అధ్యక్షులు గండవరపు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్ లీలాధర రెడ్డి పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లీలాధర రెడ్డి, చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తాము సంఘం నూతన క్యాలెండర్ను ఆవిష్కరిస్తున్నామని తెలిపారు. స్వర్ణకారులు ఈ నూతన సంవత్సరం ఆనందంగా జీవించాలని కోరారు. అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రియాజ్ , ఫయాజ్, షాన్ వాజ్, సురేంద్ర, సురేష్, మదన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ అభిప్రాయ సేకరణ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కృషి విజ్ఞాన కేంద్రం కందుకూరు సీనియర్ శాస్త్రవేత్త హెడ్ డా. జి. ప్రసాద్ బాబు ఏపీ సీఎం ఎఫ్ నెల్లూరు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ మాలకొండయ్య ఆధ్వర్యంలో రైతులకు, రైతు మహిళలకు ప్రకృతి వ్యవసాయంపై వర్క్‌షాప్ శిక్షణా కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సదస్సులో డా. జి ప్రసాద్ బాబు,మాలకొండయ్య మాట్లా డుతూ ప్రకృతి వ్యవసాయాన్ని మరింత మందితో అవాలంభించడానికి అవసరమైన ఉత్పదాకాలను తయారుచేసి ఒక ఔట్లెట్స్ ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ సునీత, సి ఆర్ పి లు, రైతులు, రైతుమహిళలు పాల్గొన్నారు.

నలదలపూరు గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర- వలేటివారిపాలెం : వలేటివారిపాలెం మండలం , నలదలపూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు , ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు , విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు కాంస్యవిగ్రహాన్ని వేదపండితుల దివ్య ముహూర్తానుసారం శనివారం ఉదయం 10: 38ని కు శుభముహూర్తం నిశ్చయించినారు. శనివారం ఉదయం నలదలపూరు గ్రామం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అత్తోట వెంకట రమేష్ బాబు ఆధ్వర్యంలో గ్రామ కమిటీ , తెలుగు యువత , గ్రామంలోని సీనియర్ నాయకులు మరియు గ్రామంలోని తెలుగు మహిళల ఆధ్వర్యంలో వేద పండితులు , గ్రామ పెద్దల సమక్షంలో విగ్ర ఆవిష్కరణ చేశారు. గ్రామ పార్టీ అధ్యక్షులు మరియు విగ్రహ కమిటీ సభ్యులు మాట్లాడుతూ విగ్రహావిష్కరణకు సంబంధించి భారీ బహిరంగ సభను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులతో నలదలపూరు గ్రామంలో నిర్వహిస్తామని తెలుగుదేశం పార్టీ కందుకూరు నియోజకవర్గం ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు మరియు మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాంతో చర్చించి త్వరలో బహిరంగ సభ తేదీని ప్రకటిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీ అత్తోట వెంకట రమేష్ బాబు , గ్రామపెద్దలు పొన్నగంటి రామయ్య, కంద్రా శ్రీనివాసులు, సురేష్, అత్తోట విశ్వ నాథం, అత్తోట రవి, నవులూరి వెంకట కృష్ణయ్య, దువ్వూరి రమేష్ చంద్ర, అత్తోట రంగ స్వామి , అత్తోట వెంకటేశ్వర్లు , చల్లా మధు , మన్నం అశోక్, దామా నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాలు తనిఖీ

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక 53/1 వెంకటేశ్వరపురం, 54/1 లంగర్ తోట, 54/2 జనార్ధన్ రెడ్డి కాలనీ, 54/3 బర్మా షెల్ గుంట వార్డు సచివాలయాలను కమిషనర్ వికాస్ మర్మత్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయాల పరిధిలోని వైఎస్సార్ పెన్షన్ యోజన లబ్ధిదారులకు పెన్షన్ మొత్తాలను అందజేశారు. అనంతరం సచివాలయాలలోని ఇన్స్పెక్షన్ రిజిష్టరు, నోటీసు బోర్డు, హాజరు రిజిస్టరు, స్పందన రిజిష్టరులతో పాటు వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. సచివాలయాల్లో పెండింగులో ఉన్న సేవలను గడువులోపు పూర్తి చేయాలని, సాంకేతిక అంశాలపై కార్యాలయం నుంచి నేరుగా సూచనలు పొందాలని సచివాలయాల కార్యదర్శులకు కమిషనర్ సూచిం చారు. ఎస్.డి.జి సర్వే, భూహక్కు సర్వే, ఎ.పి సేవా పోర్టల్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, సూచించిన యాక్షన్ ప్లాన్ ను అమలు చేయాలని తెలిపారు. స్పందన, జగనన్నకు చెబుదాం ఫిర్యాదులు, ఆస్థి పన్ను, యూజర్ చార్జీల వసూళ్ళను సచివా లయ కార్యదర్శులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు అందించే సేవల్లో నిబద్ధత పాటించాలని, తమకు నిర్దేశించిన పన్నుల వసూళ్ల లక్ష్యాలను గడువులోపు అందుకోవాలని సూచించారు.

ఎస్టియు వజ్రోఉత్సవాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఎస్ టి యు 75 సంవత్సరాల వజ్రోత్సవాలను జయప్రదం చేయాలని కోరుతూ జనవరి 12 13 తేదీలలో కర్నూలులో జరిగే రాష్ట్రస్థాయి వేడుకలను జయప్రదం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి గంగాభవాని ద్వారా గోడ పత్రిక ఆవిష్కరించిన జిల్లా ఎస్టియు నాయకులు. గోడ పత్రికల ఆవిష్కరించిన డీఈవో మాట్లాడుతూ ఎస్ టి యు 75 సంవత్సరాల వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగాఉందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాజ్ మనోహర్ మాట్లాడుతూ కర్నూల్ లో రెండు రోజులు పాటు జరిగే ఈ ఉత్సవాల సందర్భంగా 12వ తేదీ ఉదయం భారీ ప్రదర్శన అనంతరం ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో బహిరంగ సభ జరుగుతుందని కనుక ఈ కార్యక్రమంలో జిల్లాలోని అందరు ఉపాధ్యాయులు పాల్గొని ఈ వజ్రోత్సవ వేడుకలను జయప్రదం చేయాలనిఆయన ఈసందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలోఅశోక్ బాబు, నరసింహం, సుమన్, వెంకటేశ్వర్లు,వెంకటసుబ్బయ్య, వెంకటేశ్వర్లు, కస్తూరయ్య నారాయణరెడ్డి, లక్ష్మయ్యలతోపాటు పలువురు ఎస్టియు నాయకులు పాల్గొన్నారు.

అంగన్వాడీల మీద యస్మాచట్టాన్ని రద్దు చేయాలి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : గత 25 రోజుల నుండి సమ్మె చేస్తున్న అంగన్వాడీ అక్క చెల్లెల మీద ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎస్ మా చట్టాన్ని ఉపయోగించటానికి నిరసిస్తూ కందుకూరు అంబేద్కర్ బొమ్మ వద్ద మున్సిపల్ కార్మికులు మానవహారం కార్యక్రమాన్ని చేశారు ఈ సందర్భంగా ఏఐటియుసి నాయకులు ఆనందమోహన్ సిఐటియు నాయకులు ఎస్ ఏ గౌస్ మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం చేయమని అడుగుతున్న అంగన్వాడీలను భయభ్రాంతులను చేయటం సరైనది కాదని గతంలో ఇలాంటి చట్టాన్ని ప్రభుత్వాలు చేసినప్పుడు కార్మిక వర్గం ఐక్యంగా తిప్పికొట్టారని అది గుర్తుంచుకోవాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు తక్షణమే ఈ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల మీద ప్రయోగించిన చట్టాన్ని రద్దు చేసి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కందుకూరు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కాకుమాను రమణ నాగేశ్వరరావు మున్సిపల్ వర్కర్ యూనియన్ సిఐటియు నాయకులు దారుల శేషమ్మ ఎద్దు కొండమ్మ కార్మికులు పాల్గొన్నారు.

రాపూరులో వైసీపీ సామాజిక సాధికార యాత్ర విజయవంతం

కదలి వచ్చిన జనసందోహం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు లో శుక్రవారం మధ్యాహ్నం 4 గంటలకు సామాజిక సాధికార బస్సు యాత్ర,నాఎస్ సి,నాఎస్టి నాబిసి,నా మైనారిటీ లు అని సంబోధించడ మే కాకుండా రాజకీయాల్లో సముచిత స్థానం కల్పించేందుకు సామాజిక సాధి కార యాత్ర బహిరంగ సభ తిరు పతి జిల్లా వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. మండల వైఎస్ఆర్ సిపి నేతలు ఎఎంసి మాజీ చెర్మన్ పాపకన్ను మధుసూదన రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో, మండల వైఎస్ఆర్ సిపి అధ్యక్షులు పాపకన్ను దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బహిరంగ సభ సాగింది.ఈ సభలో ప్రముఖులు ఎంపి గురుమూర్తి, ఎంఎల్ సి మేరిగ మొరళీధర్, సినీ నటుడు అలీ, ఎంఎల్ఏ లు,ఎంఎల్ సి లు, నెల్లూరు, వేంకటగిరి,డక్కిలి, సైదాపురం, కలువాయి,మండలాల ప్రజా ప్రతినిదులు,పాల్గోన్న బహిరంగ సభలో ప్రముఖులు జగనన్న ఇచ్చిన సాధికారతను నేతలు తమ ప్రసంగాల్లో వివరించారు. ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మై నార్టీలు అందరూ కలిసి రాష్ట్రా న్ని పాలించుకొనే బాధ్యత తీసుకోవాలని పగ్గాలిచ్చిన జగ నన్న అని,రాష్ట్రానికి చంద్రబా బు ఏమీచేయకపోగా కుళ్లు, కుట్రలు, మోసపూరిత రాజకీ యాలు చేశారని, ఎంత మంది కొ త్త శత్రువులు వచ్చినా రాష్ట్రం మొత్తం జగనన్నకు పోయేదేమీ లేదు.మహిళలకు 50 శాతం రిజర్వేషన్,70 శాతం నామినేటె డ్ పోస్టులు ఎస్సీలు, బీసీలు, మైనార్టీలకు ఇచ్చిన జగనన్న. జగనన్న చేసిన అప్పులన్నీ అవ్వాతాతలు, రైతులు, పేద మహిళల ఖాతాల్లో వేశారు. 99 శాతం హామీలు నెరవేర్చిన జగనన్న మీకు మంచి జరిగితేనే ఓటు వేయండని కోరారు. రానున్న రోజు ల్లో జగనన్నను మీరంతా ర్వదించాలి. 2019లో ఏ రేం జ్‌లో 151 ఇచ్చామో. ఇప్పుడు వైనాట్ 175 మన . మ నం జగనన్నకు ఇచ్చే గిఫ్ట్ ఇదే. అని ప్రముఖులు నేదురుమల్లి రాం కూమర్ రెడ్డి,మేరిగ మొరళీధర్, గురుమూర్తి, నాగార్జున యాదవ్,అభిజ ఖాన్,సిని నటుడు అలీ బహిరంగ సభలో ప్రసంగించారు. బహిరంగ సభకు విచ్చేసిన నాయకులను మద్దుల మడుగు సెంటర్ నుం చి సభా వేదిక వరకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని,బైక్ ర్యాలీ బస్సు యాత్రలో జె జగ న్ నినాదాలతో హెూరెత్తించారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారించాలి

విశాలాంధ్ర - కావలి : తమ సమస్యలు పరిష్కారించాలని కోరుతూ మున్సిపల్ పారిశుధ్య కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట శనివారం 4వ రోజు కూడా సమ్మె కొనసాగించారు. ఈ సమ్మెకు సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, ఏపి రైతు సంఘం జిల్లా నాయకులు బలిజేపల్లి వేంకటేశ్వర్లు, ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అద్యక్షులు దమ్ము దర్గాబాబు, సిపిఐ నియ్షెజక వర్గ కార్యదర్శి కొప్పర్తి నాగరాజు కార్మికుల సమ్మెకు మద్దతు తేలియాజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ కనీస వేతనం 26 వేలు రూపాయలు ఇవ్వాలని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామి నేరవేర్చాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్, ఇఎస్ఐ, పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. మునిసిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని హామి ఇచ్చి ఒక్కరిని కూడా పర్మినెంట్ చేయకపోవటం అన్యాయం అని ధ్వజమెత్తారు. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఔట్ సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఆప్కాస్ కార్మికులకు రిటైర్ మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యూటి ఇవ్వాలని, హెల్త్ అలవెన్స్ అమలు చేయాలని కోరారు. సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె పెద్ద ఎత్తున కోనసాగిస్తామని హెచ్చారించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మల్లి అంకయ్య, జిల్లా కార్యదర్శి గుంజి కిషోర్, ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు కొప్పార్తి నాగరాజు, పట్టణ అధ్యక్షులు యెండ్లూరి ఆదినారాయణ, తన్నీరు వెంకటేష్, నరసింహ రావు, తదితరులు పాల్గొన్నారు.

కావలి కాల్వకు పూడికతీత పనులు

విశాలాంధ్ర-జలదంకి : కావలి కాలువకు సోమశిల జలాలు విడుదల చేసే క్రమంలో పూడిక ఆటంకిగా తయారైంది. ఈ విషయాన్ని ఉదయగిరి వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి దృష్టికి పలువురు రైతులు తీసుకొచ్చారు. రైతన్నలు అడిగిందే తడవుగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి తన సొంత నిధులను వెచ్చించి హనుమకొండ మేజర్ నుంచి ఎస్వీ పాలెం మేజర్ వరకు జలదంకి మండల పార్టీ అధ్యక్షులు పాలవల్లి మాలకొండ రెడ్డి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శనివారం జెసిబి తో పూడిక తీత పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జలదంకి సొసైటీ అధ్యక్షులు కే. రవీంద్రారెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి ఇస్కా మదన్మోహన్ రెడ్డి, మండల బూత్ కమిటీ అధ్యక్షులు సురే శేషారెడ్డి, చిన్నక్రాక సర్పంచ్ పులి భాస్కర్, వేములపాడు సర్పంచ్ బీ వీ కృష్ణారెడ్డి, సురే మల్లికార్జున్ రెడ్డి,వెంగలరెడ్డి, కావలి కాలువ ఏ ఈ రామారావు తదితులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : విజయవాడలో ఈనెల 19వ తేదీన అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరణ సందర్భంగా నగరంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశించారు. స్థానిక వి.ఆర్.సి కూడలిలోని అంబేద్కర్ విగ్రహాన్ని అధికారులతో కలిసి కమిషనర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా అన్ని అంబేద్కర్ విగ్రహాల ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచాలని, నూతన శోభను సంతరించుకునేలా ఏర్పాట్లను చేయాలని సూచించారు. ప్రజలంతా 8 వ తేదీ నగరంలోని అన్ని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించాలని సూచించారు. విజయవాడలో ఆవిష్కరించనున్న అంబేద్కర్ స్మృతివనం గురించి 9వ తేదీన స్థానిక కస్తూర్బా కళాక్షేత్రంలో సభను ఏర్పాటు చేసి ప్రజలను ఆహ్వానించాలని కమిషనర్ సూచించారు. అన్ని సచివాలయాల్లో సిగ్నేచర్ క్యాంపులను నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అందరూ కృషి చేయాలని కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బంది, సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

ఓటరు సవరణ దరఖాస్తులు క్షేత్ర స్థాయిలో పరిశీలన

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : ఓటరు జాబితా సవరణ దరఖాస్తుల వివరాలను కమిషనర్ వికాస్ మర్మత్ స్వయంగా పరిశీలించారు. శనివారం స్థానిక బాలాజీ నగర్, వెంకటేశ్వర పురం, విజయ్ మహల్ గేట్, సంతపేట తదితర ప్రాంతాల్లో పర్యటించి ఓటర్లతో నేరుగా మాట్లాడి వివరాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఆర్.ఓ లు, ఇతర ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

జగన్ అరాచక పాలనకు స్వస్తి పలుకుదాం

విశాలాంధ్ర- కందుకూరు రూరల్ : జగన్మోహన్ రెడ్డి అరాచక పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని అందుకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరావు పిలుపునిచ్చారు. నాలుగున్నర సంవత్సరాలుగా రాష్ట్రాన్ని లూటీ చేసిన జగన్మోహన్ రెడ్డి, మళ్ళీ కులాల పేరుతో ప్రజలను విడగొట్టి ముఖ్యమంత్రి కుర్చీ ఎక్కాలని ప్రయత్నిస్తున్నాడని అన్నారు. జగన్మోహన్ రెడ్డి చేతగాని పరిపాలన కారణంగా లా అండ్ ఆర్డర్ గాడి తప్పిందని, ఒక్క చంద్రబాబు నాయుడు మాత్రమే దాన్ని సెట్ రైట్ చేయగలడని తెలిపారు. వైసిపి పాలనలో దగాపడని సామాజిక వర్గమే లేదని, అక్క చెల్లెమ్మల మానప్రాణాలకు ఈ ప్రభుత్వంలో భద్రత లేకుండా పోయిందన్నారు. గతంలో నందమూరి తారక రామారావు తెలుగుదేశం పిలుస్తోంది రా కదలిరా అంటూ ఇచ్చిన పిలుపుకు యావత్ ఆంధ్ర ప్రదేశ్ జేజేలు కొట్టిందన్నారు. ఇప్పుడు మళ్లీ అదే నినాదంతో ప్రజల మధ్యకు వస్తున్న చంద్రబాబు నాయుడుకి మద్దతు పలకాలని కోరారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే మినీ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా సూపర్ సిక్స్ పథకాలను చంద్రబాబునాయుడు అమలు చేస్తారని నాగేశ్వరరావు పేర్కొన్నారు. మహాశక్తి, యువ గళం, తల్లికి వందనం, అన్నదాత, ఇంటింటికి నీరు, పూర్ టు రిచ్, బీసీ రక్షణ చట్టం పథకాల ద్వారా ఐదు సంవత్సరాల్లో ఒక్కొక్క కుటుంబానికి ఆరు లక్షలకు పైగా లబ్ధి చేకూరుతుందని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అన్ని విధాలుగా ఆదుకోబడ్డ బీసీలు.. జగన్మోహన్ రెడ్డి పాలనలో మోసం, వంచనకు గురయ్యారని చంద్రబాబు తెలిపారు.

వైసీపీ పాలనలో 26 మందికి పైగా బీసీలు హత్యకు గురికాగా, 650 మంది నాయకులు పై తప్పుడు కేసులు పెట్టారని చెప్పారు. అలాగే ఇప్పటిదాకా 43 మందికి పైగా ముస్లిం మైనారిటీలపై దాడులు జరిగాయన్నారు. గత ప్రభుత్వంలో బీసీ కమిషన్, సబ్ ప్లాన్ ద్వారా ఐదేళ్లలో వెనుకబడిన తరగతులకు 75 వేల కోట్లు ఖర్చు చేస్తే... వైసిపి పాలనలో 56 కార్పొరేషన్ ద్వారా కేవలం 132 కోట్లు మాత్రమే కేటాయించారని, ఇంకా సబ్ ప్లాన్ నుంచి సంక్షేమ పథకాల కోసం 34 వేల కోట్లు దారి మళ్ళించారని నాగేశ్వరరావు విమర్శించారు. వక్ఫ్ బోర్డుకు చెందిన 30వేల ఎకరాలను కబ్జా చేయగా దాని విలువ సుమారు 50 వేల కోట్ల వరకు ఉంటుందని ఆయన ఆరోపించారు. టిడిపి హయంలో బీసీల కోసం స్వయం ఉపాధి రుణాలు, చేతివృత్తులకు ఆదరణ పథకం కింద 90% రాయితీపై పరికరాలు అందజేశామన్నారు. ఒక్క బీసీ కార్పొరేషన్ పరిధిలోనే 40 వేల మందికి పైగా ఆదరణ పథకం కింద పరికరాలు ఇవ్వడం జరిగిందన్నారు. వైసీపీ అధికారంలోకి రాగానే 34 శాతం ఉన్న స్థానిక సంస్థల రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించిన దుర్మార్గుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ తీసుకొచ్చిన మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసి, ఆర్థిక సంఘం నిధులను పక్కదారి పట్టించిన ఘనుడని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి ప్రజలందరూ తగిన రీతిలో బుద్ధి చెప్పాలని నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.